# జాజిమొగులాలి Lyrics in Telugu

యే వచ్చిందే వచ్చిందే
తయ్యారై వెన్నెల వయ్యారీ
ఓ పోరి◌! (ఉమ్మ ఉమ్మ ఉమ్మ)

పుట్ట మీద పాలపిట్ట జాజిమొగులాలి
ముట్టబోతే తేలు కుట్టే జాజిమొగులాలి
పుట్టమీద పాలపిట్ట జాజిమొగులాలి
ముట్టబోతే తేలు గుట్టే జాజిమొగులాలి

మంత్రమేసే మామకొడుకా జాజిమొగులాలి
మందు దంచుకొని రారా జాజిమొగులాలి
పుట్టమీద పాలపిట్ట జాజిమొగులాలి
ముట్టబోతే తేలు గుట్టే జాజిమొగులాలి

పేరుపెట్టి ప్రేమతోని పిలవనంటడే
వాడు ఇగురంగా ఇశ్శారా జేత్తనంటడే
ఏలుబట్టి నలుగుట్ల నడువనంటడే
వాడు ఏమి ఎరుగనట్టు◌ ఎన్ని వగలుపడతడే

ఒక్కదాన్ని దొరికితే వదులనంటడే
నన్ను బక్కపలుసగున్నవంటు లెక్కలేస్తడే
తిక్కతిక్క పనులెన్నో చెయ్యమంటడే
వాడు పక్కనుంటే జాలు నాకు ఉడకపోతలే
ఇస్సుంట రమ్మంటే◌ నా ఇంటిదానివంటడే

ఆకురాయి సూపులోడే జాజిమొగులాలి
అందామంత మెరుగుబెట్టే జాజిమొగులాలి
Bharatlyrics.com
వాడు చూసే సూపులకు జాజిమొగులాలి
కన్నెతనమే కరిగిపాయే జాజిమొగులాలి

యే అర్ధరాత్రి యాదికొస్తే నిద్దరుండదే
వాడు ముద్దు మీద ముద్దు పెడితే పొద్దు పొడువదే
అమ్మతోడు పాడు మనుసు ఆగనంటదే
నాకు వాని మీద పానమంతా గుంజుతుంటదే

రాకరాక వచ్చినాడు◌ మొన్న రాతిరే
అబ్బ రామసక్కనైన బావ సాటి ఎవ్వరే
కోరి కోరి పెట్టినాడు కొత్త కిరికిరే
వాడు అదుముకుంటే ఆడనంది ఉన్న ఊపిరే
నా తోడే వాడుంటే◌ ఇగ మస్తు మస్తుగుంటదే

గూడెపోళ్ల పిల్లగాడే జాజిమొగులాలి
గుండె కొల్లగొట్టినాడే జాజిమొగులాలి

కన్ను కన్ను కలిపేనంటే జాజిమొగులాలి
ఎన్ను లోన వణుకు బుట్టె జాజిమొగులాలి

దొరసాని నువ్వులు సూడే జాజిమొగులాలి
పున్న మోలే పోసినాయే జాజిమొగులాలి
తీగ నడుము సూడబోతే జాజిమొగులాలి
నాగుపాము లెక్క ఊగే జాజిమొగులాలి.

---

*More Lyrics from Rudrangi*

BHARAT lyrics